నాడు పడిగాపులు.. నేడు చెంతకే సేవలు






కోడేలిలో గిరిజనులకు ఆరోగ్య శ్రీ కార్డులు అందజేస్తున్న గ్రామ వలంటీర్


సూకూరులో గిరిజనులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న సచివాలయ సిబ్బంది, నేతలు(ఫైల్)



తీగలవలసలో గ్రామ సచివాలయం


చలిలో తెల్లవారుజామున అవ్వ ఇంటికి వెళ్లి పింఛన్ సొమ్ము అందజేస్తున్న గ్రామ వలంటీర్

హుకుంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. ఇంటికే ప్రభుత్వ పాలన తెచ్చింది. పింఛన్ కావాలన్నా, రేషన్ కార్డు కోరినా, ఇంటి స్థలం, ప్రభుత్వ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నా లబ్ధిదారుడు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయింది. తమకు అవసరమున్న ప్రభుత్వ సేవల గురించి గ్రామ వలంటీర్‌కు తెలియజేస్తే ఇంటి వద్దకే పనులు పూర్తి చేసి సంబంధిత పత్రాలు అందజేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో వీరి స్థాయికి మించినది అయితే నేరుగా సచివాలయ సిబ్బందే ఇంటికి వచ్చి పరిష్కరించే పరిస్థితి ఉంది.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలన దేశానికే ఆదర్శం

టీడీపీ ప్రభుత్వ హయాంలో కుల, జనన, ఆదాయ తదితర ధ్రువపత్రాలు కూడా సకాలంలో అందేవి కావు. నెలల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. దీంతో విద్యార్థులు అవకాశాలు కోల్పోయేవారు.. పింఛన్ కోసం నానా అవస్థలు పడేవారు.. రేషన్‌కార్డులకు ఇబ్బందులు ఉండేవి.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ సచివాలయం, గ్రామ వలంటీర్ వ్యవస్థ ద్వారా అన్ని సేవలు అందుతున్నాయి. దేశంలో ఇప్పటివరకు ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను తెచ్చింది. అవినీతికి, వివక్షకు కాని తావులేని పరిపాలన ప్రజలకు అందించాలన్న ప్రదాన ఇద్దేశ్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. జాతిపిత మహాత్మాగాంధీ గ్రామ స్వరాజ్యం కలలు సాకారం చేసేందుకు జగనన్న ప్రభుత్వం 2019, అక్టోబర్ 2న దేశ చరిత్రలోనే సరికొత్త పాలనకు బీజం పడింది. పల్లె పరవశించింది. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుంది.

సేవలన్నీ ఒకే చోట

మండలంలోని 33పంచాయతీలకు గాను 26సచివాలయ కేంద్రాల ద్వారా దాదాపు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి సంక్షేమ పథకాలతో పాటు అనేక సేవలు అందుబాటులో తెచ్చారు. జగనన్న అమ్మ ఒడి, రైతుభరోసా, ఇళ్ల పట్టాల పంపిణీ, విద్యా, దీవెన, వసతి దీవెన, వాహన మిత్ర, జగనన్నతోడు, ఆసరా, జగనన్న బీమా, ఆరోగ్యశ్రీ పథకాలతో పాటు అనేక సేవలనీ గ్రామ సచివాలయం ద్వారా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మండలంలోని నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో వివిధ పథకాల ద్వారా మంజూరైన నిధులు రూ.239 కోట్లు92లక్షల 84వేల 256లుగా అధికారులు చెబుతున్నారు.

వలంటీర్లే ప్రజాసేవకులు

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు గ్రామ వలంటీర్లు. ఎలాంటి అవినీతికి తావులేకుండా కుల మత, వర్గ, వర్ణ, లింగ, రాజకీయ వివక్ష లేకుండా ప్రజల ఇంటి ముంగిటే ప్రభుత్వ పథకాలు అందించాలన్న లక్ష్యంతో సేవలందిస్తున్న సేవ సైన్యం. ఎండైన,..వానైనా.. చలైనా చివరికి కరోనా వంటి మహమ్మారి కబలించిన రోజుల్లోనూ వెనుదిరగక ప్రజాసేవే పరమవాధిగా గ్రామ వలంటీర్లు సేవలందిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సచివాలయాల సేవలపై సర్వత్రా ఆనందం వెల్లివిరిస్తోంది. సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్ల సేవలను గిరిజనులు ప్రశంసిస్తున్నారు.

మండలం	:	హుకుంపేట
పంచాయతీలు	:	33
గ్రామాలు	:	168
జనాభా	:	56,189
సచివాలయాలు	:	26
ఆర్‌బీకేలు	:	10
గ్రామ వలంటీర్లు	:	306 మంది
సచివాలయ సిబ్బంది	:	205 మంది
ఇళ్ల పట్టాలు	:	3,079
ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు	:	4,150
ఆదాయ ధ్రువపత్రాలు	:	19,346
కుల ధ్రువీకరణ పత్రాలు	:	24,240
కొత్త రేషన్‌కార్డులు	:	865

మండలంలో సచివాలయ వ్యవస్థ ద్వారా అందిన సేవలు

పథకం	లబ్ధిదారులు	నగదు జమ
రైతు భరోసా	8500	రూ.43,83,09,750
ఆరోగ్యశ్రీ	12296	రూ.1,00,00,000
వైఎస్సార్ పింఛన్	7164 -	రూ.8,29,61,7750
జగనన్న చేయూత	2800	రూ. 9,73,99,500
జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన	1200	రూ.84,45,856
జగనన్న విద్యా కానుక	4020	రూ.2,23,86,000
కోవిడ్ సమయంలో ఆర్థిక సాయం (రేషన్ కార్డుదారులు)		రూ.1,34,57,000
వాహనమిత్ర	230	రూ.81,00,000
జగనన్న తోడు	98	రూ.39,80,000

పాలన చాలా బాగుంది


జగనన్న ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి మాకు అన్ని పథకాలు ఇళ్ల వద్దకే అందుతున్నాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నెలల తరబడి కాళ్లు అరిగేలా హుకుంపేట వరకు రోజు తిరిగేవాళ్లం.. కాని ఆసమస్య పరిస్కారమయ్యేది కాదు..జగనన్న ప్రభుత్వం వచ్చాక సచివాలయ వ్యవస్థ ద్వారా మా ఇంటి వద్దకే వలంటీర్లు వచ్చి సమస్యలు పరిస్కారిస్తున్నారు. జగనన్న ప్రభుత్వ పాలన చాలా బాగుంది.

– పాంగి ఈశ్వరరావు, రైతు, రాతులపుట్టు గ్రామం, హుకుంపేట మండలం

పథకాలు అందేలా పర్యవేక్షణ


ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ వలంటీర్ వ్యవస్థ ద్వారా అందరికి సక్రమంగా పథకాలు అందుతుంది. గ్రామ సచివాలయాల ద్వారా గ్రామాల్లో అర్హులందరికీ పథకాలు అందేలా పర్యవేక్షిస్తున్నాం. నిరంతరం సిబ్బంది అందుబాటులో ఉంటుంది.

– రోణంకి వెంకటరావు, ఎంపీడీవో, హుకుంపేట

సేవ చేయడం మా అదృష్టం


ప్రభుత్వం మాకు ఏర్పాటు చేసిన 50 ఇళ్ల పరిధిలో ప్రజలకు ప్రభుత్వ సేవ చేయడం సంతోషకరంగా ఉంది. ప్రభుత్వ పథకాలు అందించటం వలన ప్రజల దగ్గర గౌరవంగా ఉంటున్నాం. ప్రభుత్వం మాకు ఇచ్చిన ఈ అవకాశం ద్వారా ప్రజలకు మంచి సేవ చేస్తున్నట్టుగా ఉంది. ప్రజలకు సేవ చేయడం మేము అదృష్టంగా భావిస్తున్నాం.

కొర్ర చిట్టిబాబు, గ్రామ వలంటీర్, ఓలుబెడ్డ గ్రామం, హుకుంపేట మండలం

క్లుప్తంగా

నేడు తిమ్మాపురంలో గడప గడపకు

అడ్డతీగల: మండలంలోని తిమ్మాపురంలో గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎల్లవరంలోని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొవాలన్నారు.

నేడు సీతమ్మ తల్లి జాతర

హుకుంపేట: రాష్ట్రంలో పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న సీతమ్మపర్వతం(జెండా కొండ)లో వెలిసిన సీతమ్మతల్లి అమ్మవారి జాతర మహోత్సవం మండలంలోని ఓలుబెడ్డా గ్రామంలో గురువారం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కిల్లో రాంబాబు, కార్యదర్శి జానకిరావు తెలిపారు. వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతు గ్రామ పెద్దల సూచనల మేరకు ఏటా అమ్మవారి ఉత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సాధు, కాంతారావు, రామారావు, చిట్టిబాబు, సింగురాజు తదితరులు పాల్గొన్నారు.

కాఫీ రైతుల బంద్ రేపు


మాట్లాడుతున్న కాఫీ రైతుల సంఘం జాతీయ అధ్యక్షుడు చిన్నబాబు

అరకులోయ రూరల్: కాఫీ కార్మిక సంఘాల డిమాండ్లు పరిష్కరించాలని ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్‌ను విజయవంతం చేయాలని కాఫీ రైతుల సంఘం జాతీయ అధ్యక్షుడు చినబాబు తెలిపారు. స్థానిక గిరిజన సంఘం భవనంలో కాఫీ రైతులతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో 11 మండల పరిధిలో కాఫీ రైతుల సమస్యలపై పరిష్కారం కోరుతు చేపడుతున్న బంద్‌ను రైతులందరూ సమష్టిగా మద్దతు తెలిపి విజయవంతం చేయాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను తక్షణం పరిష్కరిస్తామన్నారు, కాఫీ రైతులకు 2019–22 ప్రోత్సహం కింద ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వలేదన్నారు. అవసరమైన మార్కెటింగ్ సౌకార్యం, గిట్టుబాటు ధరలు కలిప్ంచాలని కోరారు. నాయకులు గురుమూర్తి, సుబ్బారావు, రామన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


ఆర్థిక సాయమందిస్తున్న కన్వీనర్ సింహాచలం

చింతపల్లిరూరల్: మండలంలో భీమనాపల్లిలో సోమవారం జరిగిన జీపు ప్రమాదంలో మరణించిన మెరికల గ్రామానికి చెందిన జర్తా చిన్నమ్మి, వంతల అప్పారావు కుటుంబ సభ్యులను కుడుమసారి గ్రామ వార్డు సభ్యుడు బొండా సింహాచలం బుధవారం కలిపి పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా మృతుల ఒక్కో కుటుంబానికి రూ.5000 చొప్పున ఆర్థిక సాయమందించారు.

పాముకాటుకు లేగదూడ మృతి


మృతిచెందిన లేగదూడ

రాజవొమ్మంగి: మండలకేంద్రం రాజవొమ్మంగిలోని 99 ఎంప్లాయిస్ కాలనీలో ఓ లేగదూడ పాముకాటుకు గురై మృతి చెందింది. గ్యాస్ గోడౌన్ పక్కన గల పచ్చికబయళ్లలో ఒక ఆవు, రెండు దూడలు ఉండగా, ఒక దూడ కాలుపై పాముకాటు వేసింది. దూడ పడుకొని ఉన్న చోటే నోటి వెంట చొంగలు కక్కుతూ మరణించింది.

58 మందికి వైద్య సేవలు


కుంతుర్లలో గర్భిణులను పరీక్షిస్తున్న వైద్యాధికారి సత్యశ్రీ

పెదబయలు: మండలంలోని కుంతుర్ల గ్రామ సచివాలయం పరిధిలోని ఐదు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ విధానంలో బుధవారం 58 మందికి వైద్య పరీక్షలు చేశామని పీహెచ్‌సీ వైద్యాధికారి సత్యశ్రీ అన్నారు. గ్రామ సచివాలయం పరిధిలోని కుంతుర్ల, బర్రిమామిడి, బొర్రతాడు, ముంచంగిపుట్టు, కొత్తూరు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి వైద్య సేవలందించినట్టు చెప్పారు. గ్రామాల్లో 12 మంది గర్భిణులకు ప్రత్యేక పరీక్షలు చేసి, ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించామన్నారు. గర్భిణులు ప్రతీ నెల క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని, దీనికి గ్రామ ఆశ కార్యకర్త, అంగన్‌వాడీలు సహకారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అతిమారుమూల గ్రామాలకు సైతం ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా వైద్యం అందిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. ప్రసవం తేదీకి వారం నుంచి 10 రోజుల ముందుగానే ఆస్పత్రిలో అడ్మిట్ కావాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.హెల్త్ సూపర్‌వైజర్ సింహాచలం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీడీవో సీతయ్య

కొయ్యూరు: సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీవో లాలం సీతయ్య సూచించారు. రాజేంద్రపాలెం, ఎం.మాకవరం, చీడిపాలెం గ్రామల్లోని సచివాలయాలను ఆయన బుధవారం సందర్శించారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు ఏ సేవలు కావాలని వచ్చినా వాటిని సత్వరమే అందించాలని కోరారు. సిబ్బంది ఎవరూ సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జగనన్న ఇళ్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కార్యదర్శులకు సూచించారు.

అమర జవాన్లకు ఘన నివాళి


పి.యర్రగొండ ఏకలవ్య పాఠశాలలో అమర జవాన్లకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

వై.రామవరం: విధినిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీర జవాన్లకు మండలంలోని పి.యర్రగొండ ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థులు బుధవారం ఘన నివాళులర్పించారు. జమ్మూకాశ్మీర్ పూల్వామాలో 2019, ఫిబ్రవరి 14న జరిగిన ఉగ్రవాది దాడుల్లో అమరులైన వీర జవాన్లకు కొవ్వొత్తులతో, మౌనం పాటిస్తు శ్రద్ధాంజలి ఘటించారు.

అనంతరం పాఠశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఫణికుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎం నేతల ఆందోళన

ముంచంగిపుట్టు: మండలంలోని బాబుశాల పంచాయతీ కేంద్రంలో తాగునీటి సమస్య పరిష్కారించాలని సీపీఎం నేతల ఆధ్వర్యంలో బుధవారం గ్రామస్తులు ఆందోళన చేశారు. తాగునీటి కోసం గ్రామస్తులు కిలోమీటరు దూరంలో ఉన్న ఊటగెడ్డకు వెళ్లాల్సి వస్తోందని చెప్పారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి


జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ

దుంబ్రిగుడ: జగనన్న ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని, అదే విధంగా అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలని జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ చెప్పారు. ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి, మరలా ముఖ్యమంత్రిగా గెలిపించాలని పిలుపునిచ్చారు.

తాటికోట రహదారి గ్రామస్తులకు ఉపయోగకరం

వై.రామవరం: మండలంలోని సిరిమెట్ల గ్రామం నుంచి తాడికోట గ్రామానికి రక్షిత అటవీ ప్రాంతంలో నిర్మించిన రోడ్డును యథావిధిగా ఉంచాలని ఆదివాసీ చైతన్య వేదిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెదుళ్ళ లచ్చిరెడ్డి, కార్యదర్శిలు మడిగొండ వెంకటేశ్వర్లు, అక్కపల్లి పండు, వేట్ల రాజారెడ్డిలు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. గ్రామంలో ఉంటున్న ఓ వ్యక్తికి సంబంధించి స్థలానికి వెళ్లేందుకు సదరు వ్యక్తి రహదారి నిర్మించారన్నారు. గ్రామస్తులకు ఉపయోగపడే ఈ రహదారిని యధావిధిగా ఉంచేలా అటవీ అధికారులు చూడాలని వారు కోరారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం


కాశీపట్నం వారపు సంతలో గ్రామస్తులతో మాట్లాడుతున్న అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం, ఎంపీపీ శెట్టి నీలవేణి, నాయకులు

అనంతగిరి: జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసి భావితరాలకు మరింత ఉన్నత, ఉత్తమ భవిష్యత్తుకు నాంది పలుకుదామని అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం అన్నారు. మండలంలోని కాశీపట్నం వారపు సంతలో బుధవారం ఆయన పర్యటించి, గిరిజనులతో మమేకమైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలోని అమలుచేసిన సంక్షేమ పథకాలపై గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గిరిజన గ్రామాల్లో జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరింత సంక్షేమ పథకాలు, అభివృద్ధి కోసం మళ్లీ మన జగనన్న రావాలన్నారు. ఇందుకోసం రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపి, భారీ మెజార్టీతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి, జగనన్నను మరలా ముఖ్యమంత్రి చేయాలని కోరారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు.. జై జగన్ అంటూ జేజేలు పలికారు. ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎంపీటీసీ సభ్యురాలు మితుల, కో-ఆప్షన్ సభ్యుడు మదీనా, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సూర్యానారాయణ, సోషల్‌మీడియా ప్రతినిధులు రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ


మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ ఎంఎల్ నాయకులు

చింతూరు: ఖమ్మంలో వచ్చే నెల 3 నుంచి 5వ తేదీ వరకు సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ యూనిటీ మహాసభలు జరగనున్నట్టు నాయకులు కల్పన తదితరులు తెలిపారు. ఈ మేరకు పార్టీ నాయకులు బుధవారం చింతూరులో మహాసభల పోసర్లను ఆవిష్కరించారు. పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. శిరమయ్య, రమేష్, సుబ్బయ్య పాల్గొన్నారు.

పీవోకు వినతిపత్రం: చింతూరు డివిజన్‌లో తునికాకు మోడెం పనులు ప్రారంభించాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు బుధవారం ఐటీడీఏ పీవో కావూరి చైతన్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు కల్పన మాట్లాడుతూ సకాలంలో మోడెం పనులు ప్రారంభిస్తే తునికాకు ఏపుగా పెరిగి గిరిజనులకు ఆదాయం లభించే అవకాశముంటుందని చెప్పారు.

వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ రేపు

రంపచోడవరం: దేవీపట్నం, రంపచోడవరం,మారేడుమిల్లి మండలాల్లో శుక్రవారం నిర్వహించనున్న వైఎస్సార్ ఆసరా నాలుగవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్(అనంతబాబు)లు పాల్గొంటారని సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా దేవీపట్నం మండలం ఇందుకూరుపేట జెడ్పీ పాఠశాలలో ఉదయం పది గంటలకు జరగనున్న కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు రంపచోడవరం తహసీల్దార్ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో, సాయంత్రం నాలుగు గంటలకు మారేడుమిల్లిలో జరగనున్న ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి


జగ్గంపాలెం పాఠశాలను సందర్శించిన ఎంపీపీ కృష్ణారెడ్డి

గంగవరం : నాడు–నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని జగ్గంపాలెం తదితర ప్రాంతాల్లోని పలు పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించిన జగనన్న విద్యా కానుక, అమ్మఒడి పథకాల అమలుతీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలను రెగ్యులర్‌గా పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులను సూచించారు. సర్పంచ్ లీలావతి, ఎంపీటీసీ సభ్యురాలు కుంజం పద్మావతి తదితరులున్నారు.